# రెజ్లింగ్ కు ఎంపికైన క్రీడాకారులు...



పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 24 పెళ్లకూరు మండల పరిధిలోని రోసనూరు రాజుపాలెం జడ్పీ హైస్కూల్ నందు తిరుపతి జిల్లా రెజ్లింగ్ మన్ అండ్ ఉమెన్ జిల్లా జట్టు ఎంపిక జరిగాయి. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు వచ్చేనెల 3,4 తేదీల్లో చిత్తూరు జిల్లా లోని టిటిడి కళ్యాణమండపం నందు రాష్ట్ర రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని ప్రెసిడెంట్ ఎన్ సురేష్ గారు సెక్రెటరీ బి.ఉదయ్ కుమార్ ట్రెజరర్ ఏ అభిలాష్ తెలిపారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
శ్రీ పొట్టి శ్రీరాములు
తిరుపతి । నెల్లూరు । చిత్తూరు


# తిరుచానూరులో వైభవంగా రథోత్సవం.





## భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

తిరుపతి/పెన్ పవర్ /నవంబర్ 24తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం రథోత్సవం కన్నులపండుగగా జరిగింది.ఉదయం 09.15 గంటలకు ధనుర్ లగ్నంలో రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల కోరికలు సిద్ధిస్తాయని విశ్వాసంరథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన పాలకడలి గారాలపట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది.రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేస్తారురాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు.రథోత్సవంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో శ్రీ వి. వీర బ్రహ్మం, సివిఎస్వో శ్రీ కే.వి.




మురళీకృష్ణ,ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరింద్రనాథ్, ఆలయ అర్చకులుశ్రీ బాబు స్వామి, శ్రీ శ్రీనివాసా చార్యులు, అర్చకులు, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# నీరు పుష్కలం బిసాగుకు వేళాయె..

## వరి పంట కన్నాబిపత్తి. జొన్న వైపే మగ్గుచూపుతున్న రైతన్నలు సీతారాంపురం



పెన్ పవర్బినవంబర్ 24 మండలంలో ఇటీవల కురిసిన వర్షాలతో నీటి వనరులు కలకలలాడుతున్నాయి. దీంతో భూగర్భ జలాలు ఘనీయంగా పెరిగాయి. ప్రతి ఏసవిలో చివరి లో జలమట్టాలు పడిపోయే ఈ ఏడాది గతానికంటే స్థిరంగా ఉండటం వల్ల దానికి తోడు వర్షాకాలం ప్రారంభం నుంచి వానలు సమృద్ధిగా కొరవడంతో భూ ఉపరితలం తక్కువ లోతులోనే నీళ్లు సమృద్ధిగా లభిస్తున్నాయి. సీతారాంపురం మండలంలో సుమారు 500 నుంచి 700 ఎకరాల్లో వరి సాగు మరియు ఇతర పంటలకు అనుకూలంగా ఉంది. మండలంలో ఎక్కడ చూసినా వాగులు చెక్కుడాములు కుంటలు పూర్తిగా నిండి ఉండడంతో రైతన్నలకు నీళ్లు అనుకూలంగా ఉన్నాయి. కానీ వరి మద్దతు ధర లేకపోవడంతో రైతులు వరి కన్నా పత్తి జొన్న మొదలగు పంటల వైపే ఎక్కువ ముగ్గు చూపుతున్నారు. సీతారాంపురం చెరువులో మరియు స్వామి చెరువు . మరీ ఓట్ల రిజర్వాయర్ లలో నీరు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుతం మండలంలో ఎక్కడ చూసినా. రైతులు దుక్కిలో దున్నుతూ వరి నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. రైతులకు కావాల్సిన సలహాలు సూచనలు అందించేందుకు మండల వ్యవసాయ అధికారి మొదలగు సిబ్బంది అందుబాటులో ఉన్నారు అలాగే నాట్లు వేశాక తెగుళ్ల చీడపీడలు ఆశిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలో ఎక్కడ చూసినా నీరు పుష్కలంగా ఉండడంతో రైతన్నలకు ఆనందంగా ఉం




### యూరియా కొరత
## లేకుండా చేయడమే లక్ష్యం...



సీతారాంపురం పెన్ పవర్ బినవంబర్ 24మండలంలోని మారం రెడ్డి పల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయమును సోమవారం ఉదయం సోమనబోయిన రాజశేఖర్ తనిఖీ చేశారు. సొసైటీ నందు ఇటీవల వచ్చిన 18 టన్నులు 400 బస్తాలు యూరియా మొత్తం అయిపోయింది. తదుపరి రైతులకు త్వరగా యూరియాను అందుబాటులో ఉండాలని సిబ్బందికి తెలియజేశారు. మండలంలోని రైతులకు సకకాలంలో యూరియా అని అందజేయడమే లక్ష్యం అని ఆయన పేర్కొన్నారూ. రైతులు యూరియాతోపాటు నానో యూరియాను కూడా కొనుగోలు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న తమకు తెలియజేయాలని అన్నివేళలా రైలు రైతులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మండల జనసేన నాయకుడు భోగినేని కాశీరత్తయ్య. స్కూల్ చైర్మన్ తోట ఏడుకొండలు. రైతులు పాల్గొన్నారు


## విపిఆర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీ సీఈవో



నెల్లూరు పెన్ పవర్ నవంబర్ 24.నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులను నూతన జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆయనను జిల్లా పరిషత్‌కు కొత్త సీఈవోగా ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సోమవారం నగరంలోని విపిఆర్ నివాసానికి వచ్చిన ఆయన.. విపిఆర్ దంపతులను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలను సమర్ధవంతంగా అందించాలని సూచించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తిరుచానూరు పంచమి తీర్థం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు.

తిరుపతి/పెన్ పవర్/ నవంబర్ 225-11-2025 న జరుగు పంచమి తీర్థం సందర్భంగా భారీగా భక్తులు తిరుచానూరు చేరుకునే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, భక్తుల రాకపోకలు సౌకర్యవంతంగా కొనసాగి, ట్రాఫిక్ అంతరాయము కలగకుండా ఉండేందుకు తిరుపతి పట్టణము మరియు తిరుచానూర్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయనున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్ గారు తెలియజేశారువడమాలపేట మరియు అప్పలయగుంట వైపు నుండి తిరుచానూరు/తిరుపతి వైపు వచ్చే వాహనాలు పూడి రైల్వే గేటు%-%ఆర్‌సి పురం%-%తిరుచానూరు మార్గం గుండా తిరుపతి వైపు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.అలాగే పుత్తూరు, శ్రీ కాళహస్తి వైపు నుండి తిరుపతి చేరుకునే వాహనాలు గాజులమండ్యం సర్కిల్%-%ఓల్డ్ రేణిగుంట రోడ్‌రేణిగుంట టౌన్‌ఆటో నగర్%-%బ్లిస్ హోటల్ మార్గం ద్వారా తిరుపతి వైపు వెళ్లాలని సూచించారతిరుపతి టౌన్ నుండి తిరుచానూరుకు వెళ్లే ఆర్టీసీ టౌన్ సర్వీసులు మరియు ప్రైవేట్ బస్సులు తిరుపతి%-%మ్యాంగో యార్డ్%-%తనపల్లి క్రాస్%-




%సిఎస్ కళ్యాణమండపంసర్వీస్ రోడ్%-%ఒరియన్ హోటల్‌తాటి బెల్లం హోటల్%-%మ్యాంగో మార్కెట్ యార్డ్ మార్గం గుండా తిరిగి తిరుపతి వైపు రాకపోకలు కొనసాగించాల్సి ఉంటుందని తెలిపారచిత్తూరు వైపు నుండి తిరుపతి చేరుకునే ఆర్‌టీసీ బస్సులు మరియు ఇతర వాహనాలు ఒమేగా హాస్పిటల్%-%చెర్లపల్లి జంక్షన్ మార్గం ద్వారా తిరుపతి వైపు ప్రవేశించాలి. తిరుపతి నుండి తిరుచానూరుకు వెళ్లే ద్విచక్ర వాహనాలు శిల్పారామం వద్ద పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.కార్లు మరియు ఇతర వాహనాలు మ్యాంగో మార్కెట్ యార్డ్ పార్కింగ్ ప్రాంతాన్ని వినియోగించాల్సి ఉంటుంది. శ్రీ పద్మావతి అమ్మవారి పడి వాహనాలు మాత్రమే తనపల్లి క్రాస్%-%సింధు ఫ్లైఓవర్%-%వార్తక్రాస్%-%రంగనాధం వీధి మార్గం ద్వారా అమ్మవారి ఆలయానికి అనుమతించబడతాయి.పంచమి తీర్థం సందర్భంగా తిరుచానూరు ప్రాంతంలో భక్తుల రద్దీ అధికంగా ఉండనందున, భక్తుల సౌకర్యార్థం అత్యవసర సేవల వాహనాలు తప్ప ఇతర ద్విచక్ర వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వబడదని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు భక్తులు సహకరించాలని, సూచించిన మార్గాలను మాత్రమే వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారుల

# రైతాంగ సమస్యలపై కలెక్టరేట్లో అధికారులను కలిసిన భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు..

నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 24తిరుపతి జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు సోమవారం నాడు తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే లో జిల్లాలోని పలు రైతాంగా సమస్యల గురించి వినతి పత్రలు ను కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి తెలియజేయాలని కోరుతూ ఇవ్వడం జరిగింది. ప్రధానంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ముంతా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న మరియు వరి ధాన్యాలకు సంబంధించి ధాన్యం సేకరణ నిబంధనలను సడలించి ప్రభుత్వ మద్దతు ఎం ఎస్ పి ధరకు ధాన్యం కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయుటకు మరియు ఇప్పటికే ఎం ఎస్ పి ధర కంటే ఎం ఎస్ పి వ్యత్యాసం మొత్తాన్ని ధరల శిరకరణ నిది ద్వారా మొక్కజొన్నకు క్వింటాలకు 700 రూపాయలు, వరికి 500 రూపాయలు పంటల స్థిర కరణాన్ని నిధి ద్వారా తక్షణమే ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే గత ఏడాది పెయి%శీ%జల్ తుఫాన్ కారణంగా తిరుపతి జిల్లాలో



పంటను నష్టపోయిన రైతాంగానికి ఇవ్వవలసిన పరిహారాన్ని, ఇన్పుట్ సబ్సిడీని వెంటనే కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కీ తెలియజేయవలసిందిగా అలాగే రైతులు పంట నాటిన 40 రోజులు పైపడితేనే నష్టపరిహారం 33 శాతం దెబ్బ తినాలనే నిబంధనలను తొలగించాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఈనెల 6 వ తారీఖున కేవీబీపురం మండలంలోని రాయల చెరువుకు పడిన గండి కారణంగా చెరువు కింద ఉన్న గ్రామాలు జలదిగ్బంధనం గురై రైతులు పంట భూములు, పంటలు దెబ్బతిన్నాయని అలాగే అనేకమంది రైతుల యొక్క ఆవులు, గేదెలు, మేకలు తదితర మూగజీవాలు ప్రాణాలు కోల్పోయాయని నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు ప్రభుత్వం తరఫున స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు ఏర్పాట్లు చేసి ఆదుకోవాలని కోరడం జరిగింది. అలాగే రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ చేయాలనికోరుతూ జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, డిఆర్ఓ నరసింహులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి పాదర్తి రాజారెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు ఇండ్ల శశికరణ్, జిల్లా సహకార దర్శి లోక్కు చెంచు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## పాపనపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రేడ్ వన్ సూపర్వైజర్ ప్రియాంక



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , నవంబర్ 24 :శ్రీకాళహస్తి రూరల్ మండలం పాపనపల్లి అంగన్వాడి కేంద్రాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రేడ్ వన్ సూపర్వైజర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం ఆమె అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల హాజరు నమోదు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా జరుగుచున్నదా లేదా పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా, లేదా పరిశీలించారు. పిల్లల ఎత్తుకు తగ్గ బరువు వయసుకు తగ్గ బరువు ఉన్నారా అని పరిశీలించారు. పిల్లల వ్యక్తిగత శుభ్రతను పరిశీలించి, వారికి నాణ్యమైన భోజనంతో పాటు అంగనవాడి కేంద్రంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని ఆట పాటలతో కృత్యాలను సులభరీతిలో పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలిపారు కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ పిల్లలకు చేపట్టిన కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ కో కన్వీనర్ రామచంద్రయ్య అంగనవాడి టీచర్ మాధవి సహాయ కురాలు జ్యోతి గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల క్రీడ పోటీల షెడ్యూల్ విడుదల.



కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 24 ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రీడా పోటీలకు పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. పురుష టీచర్లకు క్రికెట్, మహిళ టీచర్లకు త్రో బాల్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, డివిజన్ కోఆర్డినేటర్ పి చిరంజీవి పి.డి. సోమవారం వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29,30, తేదీల్లో మండల స్థాయిలో. డిసెంబర్ 13, 14, తేదీల్లో డివిజన్, 20 ,21 ,22, తేదీల్లో జిల్లా స్థాయిలో, జనవరి 2 ,3 ,4 ,తేదీల్లో రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు. క్రీడల కోసం మండలానికి 5000 వేలు, డివిజన్ కి 20,000 వేలు, జిల్లాకు 20,000 చొప్పన మొత్తం 1.06 కోట్ల బడ్జెట్ సమగ్ర శిక్ష అభినయ ద్వారా కేటాయించడం జరిగినట్లు వారు తెలియజేశారు

## పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన...
# మండల టిడిపి కన్వీనర్ చింతల శ్రీనివాసులు

### 241.. మంది విద్యార్థుల ఫీజు చెల్లింపు...

సీతారాంపురం పెన్ పవర్బినవంబర్ 24సీతారాంపురం మండలంలోని 2025బి2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న 241. మంది విద్యార్థులకు పరీక్ష ఫీజును సీతారామపురం మండల టిడిపి కన్వీనర్ చింతల శ్రీనివాసులు. 36,125 రూపాయలు నగదు సీతారామపురం టిడిపి నాయకులు ఎంఈఓ మస్తాన్వలికి అందజేశారు. మండలంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలు మరియు ఒక ప్రైవేటు పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు ఈ నగదు అందజేయడం జరిగింది. కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు చింతల శ్రీనివాసులు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు. ముత్తం శెట్టి చెన్నకేశవులు. చంద్రారెడ్డి. మాజీ జెడ్పిటిసి కలవెల జ్యోతి.



సీతారామపురం సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సుమన్. మండల తెలుగు యువత అధ్యక్షుడు పసుపులేటి వికాస్ బాబు. ఎస్సీ సెల్ అధ్యక్షులు గుర్రం జాషువా. ఇజ్రాయిల్. తోట ఏడుకొండలు. తిరపతయ్య. దేవర వెంకటేశ్వర్లు. జనసేన నాయకుడు భోగినేని కాశీరత్తయ్య (గాంధీ) నీలి రత్తయ్య.. మరియు మండలంలోని పాఠశాల ఉపాధ్యాయులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జన్మదిన వేడుకలో అన్న క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం...



నాయుడుపేట,పెన్ పవర్, నవంబర్ 24: పెళ్లకూరు మండల బి సి సంఘం యువ నాయకుడు కాల గంధ. లోకేష్ సతీమణి మునీశ్వరి జన్మదిన వేడుకను నాయుడుపేట పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద జరుపు కున్నారు. పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయాలనే ఆలోచనతో కాల గంధ మునేశ్వరి సోమవారం మధ్యాహ్న భోజనం 400 వందల మందికి వడ్డించే టోకన్లను కొనుగోలు చేసి పేదలకు ఉచిత అన్నదానం వడ్డించారు. అన్న క్యాంటీన్ లో వడ్డించే ఆహార పదార్థాలతో పాటు అదనంగా అరటిపండు, స్వీట్ సరఫరా చేశారు. పుట్టినరోజు వేడుకల్లో సన్మానిం చుకోవడం, వృధాగా లేనిపోని కార్యక్రమాలు చేయడం కన్నా కొందరి ఆకలి తీర్చే అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని దంపతులు అభిప్రాయ పడ్డారు. క్యాంటీన్ లో ఆకలి తీర్చుకున్న వారంతా మునీశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆ దేవుని చల్లని దీవెనలతో పాటు, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో వారి కుమార్తెలైన భవ్య శ్రీ, లోక్షిత,బంధువులు, స్నేహితులు, పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నారు.



## "రైతన్నా! మీకోసం" కార్యక్రమం ప్రారంభం ఏవో చెన్నారెడ్డి...



సీతారామపురం పెన్ పవర్బి (నవంబర్ 24):
మండలంలో సోమవారం నుంచి ఈనెల 29 వరకు రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభం అయింది .వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. సోమవారం బసినేనిపల్లి గ్రామంలో రైతులు ఇంటివద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సీతారామపురం ఏవో చెన్నారెడ్డి పాల్గొని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు వెళ్లాలని చెప్పారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేం దుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వివరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకంపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సుకే రైతన్నా-మీకోసం



పలమనేరు,పెన్ పవర్, నవంబరు 24,రైతుల శ్రేయస్సుకే రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం తరపున నిర్వహి స్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారిని సంధ్య అన్నారు. ఇందులో భాగంగా రూరల్ పరిధిలోని పెంగరగుంట గ్రామం లో నిర్వహించినçతన్నా-మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు,ప్రజానాయకులతో కలసి గ్రామంలోని రైతుల ఇంటివద్దకు వెళ్లి ప్రభుత్వం నుంచి అందజేసిన కరపత్రాలను పంపిణీ చేసారు.అలాగే ఏపీఐఎమ్ ఎస్ ఆప్ నందు రైతుల వివరాలు నమోదు చేశారు. ఇందులో వెటర్నరి ఏ.డి. సుజాత,సతీష్, దనుంజయ, పట్టుపరిశ్రమ శాఖాధికారి ఫిరోజ్, ఉద్యానవన అధికారి మోనిక,ఫిషరీన్ అధికారి పయని,మార్కెటింగ్ అధికారి బాపూజీ, నాయకులు నాగరాజ రెడ్డి,దేవా,జయప్రకాష్, టి.వడ్డూరు సర్పంచ్ మునస్వామి,బాలాజీ నాయుడు, మార్కెటింగ్ డైరెక్టర్ నయీమ్, దనుంజయ రెడ్డి, పెదబ్బ,రామచంద్ర,జగదీష్ నాయుడు, వెంకటమునిరెడ్డి, గణేష్,రాజేష్,బాబు పాల్గొన్నారు.

## జీలపాటూరులో రైతన్నా మీకోసం కార్యక్రమం..



పెళ్లకూరు, పెన్ పవర్,నవంబర్ 24తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం జీలపాటూరు గ్రామపంచాయతీ లో రైతన్నా మీకొసం కార్యక్రమం జరిగింది. జీలపాటూరు సర్పంచ్ కందమూడి శివకుమార్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం ను లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్యక్రమం మొదలుపెట్టారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసుకుంటూ, రైతుల పక్షపాతిగా రైతుల అభివృద్దె ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా సరే ప్రతి ఒక్క పథకాన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు. రైతులకు కరపత్రాలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జీలపాటూరు సర్పంచ్ కందమూడి శివకుమార్, ఏ ఈ ఓ లు పుట్టయ్య, అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన సీతారాంపురం బస్టాండ్ సెంటర్...

పెన్ పవర్బినవంబర్ 24సీతారామపురం గ్రామంలో నిత్యం

**నిరుపయోగంగా ఆర్టీసీ ప్రాంగణం..**
**ఎప్పుడు ఏం జరుగుతుందో**
**అని ప్రయాణికుల ఆవేదన....సీతారాంపురం**

ఉదయగిరి వైపు నుండి మరియు పోరుమామిళ్ల. కనిగిరి. పొదిలి ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ బస్సులు నిత్యం హైదరాబాదుకు బెంగళూరుకు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే అనేక వాహనాలు సీతారాంపురం బస్టాండ్ సెంటర్ నుంచి బయలుదేరుతూ వెళ్తూ ఉంటాయి. బస్టాండ్ సెంటర్లో ఇరువైపుల షాపులు ఎక్కువగా ఉండటంతో బస్సులు వచ్చినప్పుడు ఆ ప్రాంతంలోనే టర్న్ చేసుకోవడం ఇబ్బందికరంగా మారింది. ఎన్నోసార్లు ఇక్కడ అనేక ప్రమాదాలకు చోటు చేసుకుంది. బస్టాండ్ సెంటర్ నందు జనావాసాల మధ్య అటు ప్రయాణికులు ఎక్కువగా ఉండటం వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందని ప్రజలు భయపడిపోతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా దాతలు ఇచ్చిన స్థలాన్ని ఆర్టీసీ వారు నిరుపయోగంగానే ఉంచుతున్నారు . ఆర్టీసీ ప్రాంగణం ఉండి కూడా బస్సులో ఇక్కడ తిరగడం



ఎంతో ఇబ్బందికరంగా మారింది. ఇటీవల ఆర్టీసీ చైర్మన్ సురేష్ రెడ్డి సందర్శించి త్వరలో దీనికి పరిష్కారాన్ని చూపుతామని ఆయన హామీ ఇచ్చా రు అయినా గాని ఇంతవరకు ఆర్టీసీ ప్రాంగణానికి సంబంధించి ఏది కూడా జరగలేదు. నిన్న మొన్న వచ్చిన డిఎం గారు కూడా చూసి వెళ్లారు కానీ పరిష్కారం చూపలేదని జనాలు వాపోతున్నారు. ఇంకనైనా ఆర్టీసీ వారు కనికరించి ఖాళీగా ఉన్న ఆర్టీసీ ప్రాంగణం వైపు బస్సులు తిరగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. బస్సులు తిరగకపోవడంతో ఆర్టీసీ ప్రాంగణంలో ప్రైవేటు వాహనాలు మరియు ఎవరో ఒకరు అక్కడ తలదాచుకుంటూ ఆ ప్రాంగణాన్ని పట్టించుకోకుండా ఉన్నారు. ఇకనైనా దీనికి ఒక మార్గం చూపాలని ప్రజలు కోరుతున్నారు



# శ్రీ ఆంజనేయ స్వామి ధర్మధ్వజాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 24కావలి రూరల్ మండలం రుద్రకోటలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కి ట్రస్టు సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే ని ఘన సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.స్వామి వారి భక్తుడు మూలంరెడ్డి కామేశ్వర్ రెడ్డి విరాళంతో ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ స్వామి వారి ధర్మధ్వజమును ఎమ్మెల్యే కావ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు, నాయకులు, గ్రామస్థులతో కలిసి ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం నూతన గోశాల నిర్మాణ పనులను పరిశీలించి, అవసరమైన మార్గనిర్దేశం చేశారు. ఆలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో సమావేశమైన ఎమ్మెల్యే పలు సూచనలు చేస్తూ, అభివృద్ధి పనులకు కావాల్సిన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయలు విరాళం అందించారని, ఆ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణం కొనసాగుతున్నదని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే కి ట్రస్టు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## అర్జీల పట్ల జిఆర్ఏలు భాధ్యతాయుతంగా స్పందించాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



కడప,పెన్ పవర్ నవంబర్ 24 : అర్జీదారులు, ఫిర్యాదుదారుల సమస్యలపై జిఆర్ఏ (గ్రీవిన్స్ రిడ్రెసల్ అథారిటీ) అధికారి బాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంలో స్పందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారుసోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తికరమైన,నాణ్యమైన వేగ వంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు.ప్రభుత్వ ఆశయానికి కట్టుబడి ప్రతి అధికారి బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పొంతన లేని సమాధానాలు అర్జీదారులకు ఇవ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.. సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో తహసీల్దార్లు శాఖాధిపతులు ఎల్లపుడు పై స్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అంది పుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు.అన్ని శాఖల్లో ఫిర్యాదుల పెండెన్సీ నమోదుకు వచ్చే నెల లోపు “0” స్థాయిలోకి వచ్చేలా పునఃపరిశీలించి ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే.. శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు

## కల్లూరు పల్లి తండా గిరిజనులకు ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి...జగన్ నాయక్,.



చక్రాయపేట పెన్ పవర్ నవంబర్ 24.కడప జిల్లా చక్రాయపేట మండలం కల్లూరి పల్లి తాండ గిరిజనులకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని,చక్రాయపేట ఎంపిడిఓ శివారెడ్డి కి వినతిపత్రం సమర్పించిన ఆల్ ఇండియా బంజారా విద్యార్థి సంస్థ కడప జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్ గిరిజన పంచాయతీ ఏర్పాటు మధ్యలోనే ఆగిపోయిన ప్రక్రియ తక్షణమే ఏర్పాటు చేయాలి.వైయస్సార్ కడప జిల్లా, చక్రాయపేట మండలం, కల్లూరు పల్లి పంచాయతీ లోని గిరిజన జనాభాతో ప్రత్యేక గ్రామ పంచాయతి ని ఏర్పాటు చేయాలని రామావత్ జగన్ నాయక్ మరియు గ్రామ ప్రజలు కోరారు. సోమవారం చక్రాయపేట మండలంలో ఏంపిడిఓ శివారెడ్డి ఆయన కార్యాలయం లో కలిసి వినతిపత్రం పత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు గ్రామ పంచాయతీ లో గిరిజన జనాభా 1300 వందలకు పైగా నివసిస్తున్నారు. ఇక్కడి గిరిజనులు దశబ్దలుగా చాలా వెనకబడి వున్నారు. గత ప్రభుత్వం లో ఈ గ్రామంలోని గిరిజన ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ గారికి కూడా విన్నవించాం. అప్పుడు సమ్మతం తెలిపారు. కొంత వరకు ఆ ప్రక్రియ జరిగింది. కానీ ప్రభుత్వం మారడం తో మధ్యలోనే ఆగిపోయింది. ఈ గ్రామంలోని గిరిజనులు ఆర్థిక, సాజికంగా అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక గ్రామ పంచాయితీ అయితేనే అభివృద్ధి కి ఆస్కారం ఉంటుంది. కల్లూరు పల్లి తండా గ్రామంలోని గిరిజనుల విన్నపన్ని స్వీకరించి, మాకు ప్రత్యేక గ్రామ పంచాయితీ చేసేందుకు ప్రక్రియ మొదలు పెట్టాలని గౌరవనీయులైన జిల్లా మేజిస్ట్రేట్ %డ% కలెక్టర్ గారికి మా విన్నపన్ని పంపాలని కోరుతున్నాం, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా మా వినతిని పంపాలని కోరారు ఈ కార్యక్రమంలో మూడే. రవీంద్ర నాయక్, బుక్కే. బాబు నాయక్, బుక్కే అభిషేక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రావులపాడు లో రైతన్న మీకోసం.. కార్యక్రమం



పెళ్లకూరు,పెన్ పవర్, నవంబర్ 24 కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతన్నా మీకోసం కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ రావులపాడు గ్రామంలో మంగళవారం పాల్గొంటారని టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సెలవుల్లోనూ విద్యార్థులపై మానసిక ఒత్తిడి తగదు

**ఏబీవీపీ...ప్రైవేటు విద్యాసంస్థల తీరుపై మండిపాటు...**

**ఎంఈఓకు వినతిపత్రం అందజేత..**



కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 24 ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం కావలి లో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ కృతి, కావలి పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్ లు మాట్లాడుతూ.. ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలు సెలవు దినాలను కూడా వదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారాలు, పండుగ సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు కనీస విశ్రాంతి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. దీనివల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, ఫలితంగా సరిగా చదవలేక, మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కేవలం చదువుల పేరిట రుద్దడమే తప్ప, విద్యార్థుల భద్రతను యాజమాన్యాలు గాలికొదిలేశాయని వారు ఆరోపించారు.చాలా విద్యాసంస్థల్లో కనీసం 'ఫైర్ సేఫ్టీ' (అగ్నిమాపక భద్రత) పరికరాలు లేవని తెలిపారు. విద్యార్థులను తరలించే బస్సులకు సరైన ఫిట్‌నెస్ లేకపోవడంతో నిత్యం భయం గుప్పిట్లో ప్రయాణించాల్సి వస్తోందన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు యాజమాన్యాలపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తిరుచానూరు పంచమి తీర్థం (చక్రస్నానం) ఉత్సవం

**సిబ్బందితో విస్తృత సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.**



తిరుపతి/పెన్ పవర్/నవంబర్ 24భక్తులతో మర్యాదగా మెలగాలి. అమ్మవారికి సేవ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావించాలి ఎవరికిచ్చిన విధులు వారు సక్రమంగా నిర్వహించి విజయవంతంగా పంచమి తీర్థాన్ని ముగిం చానిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవ కేటాయించిన క్యూ లైన్ ల ద్వారానే భక్తులు అనుమతించాలి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సంఘటన స్థలం లో విషయాలు చేరవేయాలిఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత నిర్వహించాలి.
జిల్లా ఎస్పి శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్.,
శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో చివరి ఘట్టంగా నిర్వహించబడే పంచమి తీర్థం (చక్రస్నానం) ఉత్సవం సందర్భంగా భక్తులు అశేషంగా రానున్న నేపథ్యంలో, ఈ రోజు శిల్పారామంలో బందోబస్తు అధికారులు, సిబ్బందితో విస్తృత సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ గారు నిర్వహించారు. పక్క రాష్ట్రాలు మాత్రమే కాకుండా దేశ నలుమూలల నుండి భక్తులు పంచమి గడియలో పుణ్యస్నానం ఆచరించడానికి భక్తులు రానున్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్, రద్దీ నియంత్రణ మొదలగు అంశాలను దృష్టిలో ఉంచుకొని అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు.

## సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్‌గా సురేష్ జీ ఎం. నియామకం.



సత్య సాయి పెన్ పవర్ నవంబర్ 24. ధర్మవరం సబ్ బ్రాంచ్ సేవకులు సత్య నిర్ధారణ మాట్లాడుతూ కొత్తగా నియమితులైన కార్యవర్గం రక్తదాన శిబిరాలతో పాటు, నేత్రదానం, ఫిజియోథెరపీ హెల్త్ క్యాంప్, రహదారి మానసిక బాధితుల పునరావాసం కార్యక్రమాలు చేపట్టమని ఓ ప్రకటనలో పెన్ పవర్ వేదికగా తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్లో ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ మరియు మనోబంధు సంస్థ సంయుక్తంగా రహదారి మానసిక బాధితుల పునరావాస కార్యక్రమాలు చేపడుతున్నారని, ఈ విషయం జీఎం శేఖర్ దృష్టికి తెచ్చామని తెలిపారు. ధర్మవరం నందు దాదాపు 130 జీవితకాల సభ్యులు ఉన్నారని, ఇటీవల పోలా ప్రభాకర్ గారు అత్యున్నత గౌరవమైన పాట్రాన్ మెంబర్షిప్ చేపిం చారని తెలిపారు. డాక్టర్ నరసింహులు అనేక దశాబ్దా లుగా సేవలు చేయుచున్నారని అందర్నీ కలగలుపు కుని మంచి ఫలితాలు సాధించవచ్చునితెలిపారు. మెడికల్ స్టోర్ కిషోర్ అనేకమంది మెంబర్షిప్ చేయించి సహకరించారు. ధర్మవరం నందు గత సంవత్సరం భారతదేశంలోయే ఇతర ఉప శాఖ చేయని విధంగా ధర్మవరం ఉపశాఖ ధర్మవరం కవితొత్స వం నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా కవులను ఆహ్వానించిందనిప్రతినెల సొంత ఖర్చులతో పోలా ప్రభాకర్ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు.ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, రోటరీ క్లబ్, జిరసం , యువర్ ఫౌండేషన్ సంస్థలు ఇతోధి, కంగా సహకరించాయనీ లైఫ్ మెంబర్ బర్శివయ్య తెలిపారు.

# మేయర్ కు దక్కని మద్దతు



నెల్లూరు పెన్ పవర్ నవంబర్ 24మా పార్టీ కాదు కదా ...మద్దతు ఎలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆ పార్టీ నేతలు దూరముగిసిన జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ,పర్వత రెడ్డి ,ఆనం విజయ్ కుమార్ రెడ్డి చర్చలవైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గత రెండు సంవత్సరాలుగా దూరంగా ఉన్న విషయాన్ని ప్రస్తావించిన నేతలఅవిశ్వాస తీర్మాన సమయంలో తీసుకోవలసిన వ్యూహంపై చరకుండ బద్దలు కొట్టినట్లు చెప్పిన పర్వతరెడ్డిడిప్యూటీ మేయర్ ఎన్నిక సమయంలో కూడా మేయర్ వైసీపీ కి మద్దతు ఇవ్వలేదని ప్రస్తావించిన నేతలఇప్పుడూ మద్దతు ఇస్తే తప్పుడు సంకేతాలు వెళుతాయని ఆందోళరాష్ట్ర పార్టీకి తుది నిర్ణయం..... జిల్లా నేతలు మాత్రం మేయర్ కు మద్దతు పై దూరం

# గౌరవరం లో రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.డి. సిహెచ్ నాగరాజు**



కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )నవంబర్ 24 రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ మరియు ఇతర అనుబంధ శాఖల యొక్క సమక్షంలో ప్రతి గ్రామంలో రైతన్నా మీకోసం అనే సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం కావలి రురల్ మండల పరిధిలోని గౌరవరం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేలో ప్రధానంగా నీటి భద్రత, ఆదాయ పంటలు, అగ్రిటెక్కు, మరియు రైతులకు ఉపయోగకరంగా ఉండి పంట మార్పిడి విధానం ద్వారా ఆధునికరమైన వ్యవసాయ పద్ధతుల ద్వారా ఖర్చు తగ్గించుకొని నాణ్యమైన పంటలు పండించి అధిక లాభాలతోటి రైతులందరూ ఉండాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఈ సర్వే 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు ప్రతి గ్రామంలో జరుగుతుందని రైతులందరూ కూడా ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి ఆ సర్వేలో పాల్గొని మీయొక్క సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సర్వే చేసిన రిపోర్టుని ప్రభుత్వ నికి పంపించడం జరుగుతుందని రాబోయే రోజుల్లో ఎక్కడ కూడా రైతు నష్టపోకుండా తక్కువ ఖర్చుతోటి అదేవిధంగా రైతుకు అవసరమైనటువంటి అన్నీ కూడా సమకూర్చి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కోసూరు వెంకయ్య, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

